ప్రజాశక్తి
మంగళవారం 28 జనవరి 2025 8 పేజీలు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు






ప్రజల కోసం కమ్యూనిస్టుల జీవితాలు త్యాగం..!

- నేటి తరానికి సుందరయ్య ఆదర్శం కావాలి
- సింహపురి సాంస్కృతికోత్సవాల ప్రారంభోత్సవ సభలో 'తమ్మారెడ్డి'
- ఆకట్టుకున్న కళారూపాలు
- ఉర్రూతలూగించిన పాటలు, నృత్యాలు



సభలో మాట్లాడుతున్న సినీ నిర్మాత, దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ్



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రజల కోసం కమ్యూనిస్టులు జీవితాలు త్యాగంచేశారని, పుచ్చపల్లి సుందరయ్య, చండ్ర రాజేశ్వరరావు వంటి ఎందరో నేతలు పార్టీ కోసం ఆస్తిని సైతం తృణప్రాయంగా ఇచ్చారని సినీ నిర్మాత, దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ్ అన్నారు. నెల్లూరులో ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సోమవారం నెల్లూరు నగరంలోని ముత్తుకూరు గేట్ (రుద్రరాజు సత్యనారాయణ రాజు) సెంటర్‌లో నిర్వహించిన సింహపురి సాంస్కృతికోత్సవాలను ఆయన ఢంకా మోగించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జన్మించిన గడ్డపై సిపిఎం రాష్ట్ర మహాసభలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తాను కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టి పెరిగానన్నారు. కమ్యూనిస్టు నాయకులను చూశానన్నారు. ఎందరో కమ్యూనిస్టులు చేసిన త్యాగాలు ఇప్పటికీ ప్రజలకు గుర్తున్నాయన్నారు. ఆరోజుల్లో నేతలు పార్టీ కోసం ఆస్తులు, జీవితాలు త్యాగాలు చేసిన గొప్ప చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. చెప్పుకుంటూ పోతే ఎంతో ఉందన్నారు. దేశ భవిష్యత్తు ప్రజల కోసం చేసిన త్యాగాలు చెప్పడానికి రోజులు సరిపోవన్నారు. మా అమ్మ కమ్యూనిస్టుల గురించి ఎన్నో కథలు కథలుగా చెప్పారని గుర్తు చేసుకున్నారు. మా కాలనీ కమ్యూనిస్టు కాలనీగా గుర్తింపు పొందిందన్నారు. ఈ రోజు ఈ విషయాలు ఎందుకు చెబుతున్నానంటే ఎక్కడ ఉండాల్సిన వాళ్లం ఇప్పుడు ఎక్కడ ఉన్నామో అందరూ గుర్తించాలన్నారు. సిపిఎం మహాసభలు, సాంస్కృతిక ఉత్సవాలకు పిలిచారు. మాట్లాడాం వెళ్లిపోయాం అని కాకుండా నా మనస్సులో ఉన్న బాధను చెప్పుకుంటానన్నారు. ఎవరినో ఏదో అనడానికో రాలేదన్నారు. కమ్యూ నిస్టు పార్టీలకు ఈ పరిస్థితి ఎందుకొచ్చిందో

▶ 2లో

నెల్లూరుకు జ్వరమొచ్చింది..!

- డెంగీ, మలేరియా, చికెన్ గున్యాతో జనం సతమతం
- జిల్లావ్యాపితంగా ఆస్పత్రులు కిటకిట
- పారిశుద్ధ్య నిర్వహణ లోపం
- భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ పడక

నెల్లూరుకు జ్వరమొచ్చింది. .పండుగ తర్వాత దోమలు దండయాత్ర చేశాయి. జిల్లా వ్యాపితంగా డెంగీ, చికెన్‌గున్యా, మలేరియా, టైపాయిడ్, వైరల్ జ్వరాలతో జనం సతమతం అవుతున్నారు. ఒకప్పుడు సీజనల్‌గా వచ్చే జ్వరాలు ఇప్పుడు ఏడాదంతా ఉన్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. అక్టోబర్ నుంచి అడపా దడపా ఉన్న జ్వరాలు పండుగ తర్వాత ఊపందుకున్నాయి. దోమలు పుట్టకుండా చూడాల్సిన అధికారులు నిమ్మకునీరెత్తినట్లు కూర్చోవడంతో పుట్టి, కుట్టడం మొదలు పెట్టాయి. ఫలితంగా నెల్లూరు కార్పొరేషన్ తోపాటు జిల్లా వ్యాపితంగా జ్వరపీడితులు ఎక్కువయ్యారు. ప్రతి ఊరూ, వాడ జ్వరాలతో అల్లాడు తున్నాయి. పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడు తున్నాయి. నెల్లూరులో భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ పూర్తి చేసుకుంటే పరిస్థితి ఇలా ఉండేది కాదు. అది అర్ధాంతరంగా ఆగిపోవడం కూడా దోమల పుట్టుకకు కారణంగా తెలుస్తోంది..


నగరంలోని ఓ ఆస్పత్రిలో జ్వరాలతో ఒపిల వద్ద జనం కిటకిట

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా వ్యాపితంగా వైరల్ జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారు. ప్రతేడాది అక్టోబర్, నవంబర్‌లలో వర్షాలు వచ్చే సమయంలో దోమలు పుట్టుక ప్రారంభమై, ఆ మాసాల్లో జ్వరాలు సీజనల్‌గా వచ్చేవి. ఈసమయంలో అధికారులు కొంత దోమల నివారణ చర్యలు తీసుకునేవారు. ఇప్పుడు పరిస్థితులు రాను రాను మారిపోతున్నాయి. సీజనల్ వ్యాధులుగా జ్వరాలను పరిగణించేవారు. ఏడాదంతా దోమలు, జ్వరాలు, రోగాలతో జనం సతమతమవు తున్నారు. నెల్లూరు నగరంలో డ్రెయినేజీ వ్యవస్థ

▶ 2లో

దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూడాలి



డాక్టర్ బి. రాజేశ్వరరావు , పిపిసి సూపరింటెండెంట్

జ్వరాలతో ఎక్కువ మంది ఆస్పత్రులకు వస్తున్నారు. గతంలో సీజనల్‌గా జ్వరాలు కనిపించేవి. ఇప్పుడు సాధారణమైంది. ప్రధానంగా దోమలు పుట్టకుండా చూడాలి. ఒక వేళ పుట్టినా కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యక్తి గత జాగ్రత్తలతోపాటు కార్పొరేషన్, మున్సిపాలిటీలు, పంచాయతీలు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. సీజన్ జ్వరాలు కనిపిస్తున్నాయి. అందరి బాధ్యతగా తీసుకొని, నివారిం చుకుంటే జ్వరాల బారి నుంచి తప్పించుకోవచ్చు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న

ప్రయివేటు కళాశాలపై చర్యలు తీసుకోవాలి

విద్యార్థి సంఘాల వేదిక ఆధ్వర్యాన కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి -నెల్లూరు

ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ఒత్తిడితో కూడిన చదువులు చెబుతూ విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్న కార్పొరేట్ కళాశాలల యాజమా న్యాలపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఐక్య విద్యార్థి సంఘాల వేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జెసికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, వైఎస్సార్‌ఎస్యూ సంఘాల నాయకులు షేక్ మస్తాన్ షరీఫ్, నరేంద్ర, అర్షిత్ రెడ్డి లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్, ప్రయివేట్ కళాశాల యాజమాన్యం వారు ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం ఖాతరు చేయకుండా ఇష్టానుసారంగా లక్షల రూపాయలు ఫీజులు రూపంలో వసూలు చేస్తూ ఫీజు కట్టని పక్షంలో వారిని మాన సికంగా హింసిస్తూ వారి ఆత్మహత్యలకు కారణం అవుతున్నారన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాలు

అలాంటి కార్పొరేట్ ప్రయివేట్ కళాశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాలో జరిగినటువంటి చరణ్ ఆత్మహత్య కేసును సుమోటోగా స్వీకరించి విచారణ జరిపించి ఆ విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఎక్స్‌గ్రేసియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు పవన్ కిషోర్, నగర అధ్యక్ష కార్యదర్శులు శివం వర్మ, హనీష్ వైఎస్సార్ విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు తోఫిక్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేటీకరణతో చేతివృత్తులు కుదేలు..!
▶ 8లో

ప్రజా కళాకారుల 'గళం'.. ఉప్పొంగిన 'జనం'..!
▶ 8లో

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
▶ 8లో

ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రతేక్య దృష్టి

ప్రజాశక్తి -నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దష్టి సారించాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, జడ్పీ సిఇవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

కండలేరు ముంపు బాధితులకు ఉద్యోగాలు కల్పించాలి

తెలుగుగంగ ప్రాజెక్టు అంతర్భాగమైన కండలేరు జలాశయం నందు సుమారు 22 గ్రామాల ప్రజలు ముంపునకు గురై ఇళ్లు, భూములు కోల్పోయారని, వీరిలో ఇంకా చాలామందికి ఉద్యోగాలు ఇవ్వాలని, వెంటనే మూడో జాబితా తయారు చేసి అర్హులందరికి ఉద్యోగాలు ఇవ్వాలని కండలేరు ముంపు గ్రామాల నిరుద్యోగులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

407 అర్జీలు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 407 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 157


అర్జీలు స్వీకరిస్తున్న ఎస్పి కృష్ణకాంత్

మున్సిపల్‌శాఖకు సంబంధించి 32, పోలీసు శాఖలకు సంబంధించి 63, సర్వేకు 35 , పంచాయతీరాజ్‌శాఖకు 27, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 10 అర్జీలు అందినట్లు అధికారులు వెల్లడించారు.

ఎస్పి కార్యాలయంలో..

స్థానిక ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 80 ఫిర్యాదులు అందాయని ఎస్పి జి.కృష్ణకాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని ఆదేశించారు. నగర డిఎస్పి పి. సింధు ప్రియ, మహిళా స్టేషన్ డిఎస్పి రామారావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్‌బి-2 సిఐ శ్రీనివాసరెడ్డి కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరుకు జ్వరమొచ్చింది..!

మొదటి పేజీ తరువాయి

సరిగా లేదు. ప్లాస్టిక్ వాడకం అధికం కావడంతో పెద్ద పెద్ద డ్రెయినేజీ కాలువల్లో ప్లాస్టిక్ కవర్లతో నిండిపోయాయి. నీరు బయటకు వెళ్లే పరిస్థితులు కనిపించడం లేదు. నగరంలో సైడ్ కాలువల నిర్మాణం చేయకుండా 2015లో టిడిపి ప్రభుత్వం సిమెంట్ రోడ్ల నిర్మాణం చేసింది. అనేక ప్రాంతాల్లో ప్రధానంగా శివారు ప్రాంతాల్లో సైడ్‌కాలువలు లేకుండా ఎక్కడ మురుగు అక్కడే ఉంటుంది. ఇది దోమల ఉత్పత్తికి కేంద్రాలుగా మారుతున్నాయి. దోమలు పుట్టకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. సాయంత్రం ఫాగింగ్ చేయడం, కాలువల్లో ఆయిల్ బాల్స్ వేయడం, గుంటల్లో గంబూజియా చేప పిల్లలను వదలడం, చెత్త, చెదారాలు తొలగించడం చేయాల్సి ఉంటుంది. రోజువారి చెత్త తొలగిస్తున్నా ఫాగింగ్, ఆయిల్ బాల్స్, వంటివి సరిగా జరగలేదు. నెల్లూరు కార్పొరేషన్ పరిధితోపాటు, జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. అక్టోబర్ నుంచి దోమల ఉత్పత్తి గణనీయంగా పెరిగిపోయింది. ఫలితంగా జ్వరాలు విలయతాండవం చేస్తున్నాయి. ప్రజలు ప్రధానంగా డెంగీ, చికెన్ గున్యా, మలేరియా జ్వరాల బారిన పడుతున్నారు..నెల్లూరు నగరంలో భూగర్భ డ్రెయినేజీ పూర్తి చేసుంటే కొంత దోమల బెడద తప్పేది. 2015లో అప్పటి ప్రభుత్వం రూ.1130 కోట్లతో మంచినీరు, భూగర్భ డ్రెయినేజీ పనులు చేపట్టి కొంత చేసింది. వైసిపి వచ్చిన తర్వాత దీనిని పాడుచేసింది. ఫలితంగా ఈ ప్రాజెక్టు మూలనపడింది. నెల్లూరులో దోమల పుట్టుకకు ఇది ఒక కారణంగా వైద్యులు చెబుతున్నారు.


పరీక్షల రిపోర్టు కోసం వేచి చూస్తున్న రోగుల బంధువులు

జ్వరాలతో ఆసుపత్రులు కిటకిట...!

ఇటీవల కాలంలో జ్వరపీడితులు ఎక్కువయ్యారు. పండుగ పోయిన తర్వాత నెల్లూరుతోపాటు, జిల్లా వ్యాపితంగా పెద్ద ఎత్తున జ్వరాలు కనిపిస్తున్నాయి. నెల్లూరు నగరంలోని పొగతోటలోని ప్రధాన ఆస్పత్రులు రోజూ జ్వర బాధితులతో నిండిపోతున్నాయి. ఒపిలో 70 శాతం మంది జ్వరంతో బాధపడుతున్నవారే కనిపిస్తున్నారు. ఇందులో ప్రధానంగా చికెన్ గున్యా లక్షణాలతో వస్తున్నవారు ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. కాళ్లు, కీళ్ల నొప్పులు, తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్నారు. డెంగీ మరో ప్రధాన జ్వరంగా కనిపిస్తోంది. ప్రభుత్వ ఆదేశాలతో నివేదికలు బయటపెట్టకపోయినా పరీక్షలు నిర్వహించి రోగులకు వైద్యం చేస్తున్నారు. జిల్లాలో వందలాది గ్రామాలు జ్వరంతో అల్లాడుతున్నాయి. గతంలో ప్రాథమిక వైద్యసిబ్బంది, ఆశాలు ఇంటింటికి తిరిగి జ్వరం సర్వే నిర్వహించి మందులు సరఫరాచేసే పరిస్థితులుండేవి. ఇప్పుడు అలాంటి సర్వే కనిపించడం లేదు. కుటుంబాలకు కుటుంబాలు జ్వరంతో మంచం పడుతున్నాయి. డెంగీ వస్తే ఒక్కో కుటుంబం పరీక్షలు, మందులు, వైద్యం కోసం రూ.20 నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తుంది. మంచం పట్టడంతో కూలీ పనులు చేసుకోలేక బయట అప్పులు చేయాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రధానంగా డెంగీ, చికెన్ గున్యాతో నగరంలోని ఎన్‌టిఆర్ నగర్, బివి నగర్, సుందరయ్య కాలనీ, బాలాజీ నగర్, ఎఫ్‌సిఐ కాలనీ, నవలాకుల తోటతోపాటు నగరంలోని అనేక ప్రాంతాల్లో కనిస్తున్నాయి. కొత్త కోడూరు, ఇడిమేపల్లి, కుడితిపాలెం, దామరమడుగు, అన్నగారిపాలెం, కొమ్మలపూడి, శ్రీనివాససత్రం, కావలి, మొగలిచర్ల, దామవరప్పాడు, సూరాయపాళెం ప్రాంతాలకు చెందిన రోగులు నగరంలోని పలు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

యువకుడి రక్తదానం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక డెలివరీ పేషంట్ కి అరుదు గ్రూపు అయిన ఎబి గ్రూపు రక్తం అత్యవసరం అని తెలుసుకున్న కంద ుకూరు పట్టణం ప్రశాంతి నగర్ కి చెందిన నత్త భాను ప్రకాష్ వెంటనే స్పందించి కందుకూరు నుంచి ఒంగోలు లోని ఒక ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ కు వెళ్లి రక్త దానం చేశారు. భాను ప్రకాష్ గతంలో అనేక సార్లు ఎంత దూరమైనా వెళ్లి రక్తం అవసరమైన వారికి రక్తదానం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించి రక్తదానం చేసిన భాను ప్రకాష్‌కి పేషెంట్ తరుపు బంధువులు కతజ్ఞతలు తెలిపారు. యువకులు రక్తదానం అలవాటుగా చేసుకుని తరచుగా రక్తదానం చేస్తూ ఉండాలని భాను ప్రకాష్ సూచించాచరు.


రక్తదానం చేస్తున్న భాను ప్రకాష్

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నేషనల్ హైవే 167 బి రోడ్డు ఎక్స్టెన్షన్‌లో భాగంగా రోడ్డుకు అడ్డుగా ఉన్నటువంటి లైన్‌ను తొలగించే క్రమంలో ఓగూరు వద్ద ఉన్న 33/11కెవి సబ్ స్టేషన్‌లో ఈనెల 28న ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాల వరకు సబ్ స్టేషన్‌కి విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు కందుకూరు రూరల్ అసిస్టెంట్ ఇంజనీర్ టివి నరసింహం తెలిపారు. ఓగూరు, పలుకూరు, పంట వారి పాలెం,పత్తిపాటి వారి పాలెం, రెడ్డిపాలెం, వెంకన్నపాలెం, ఉన్నం వారి పాలెం, గని గుంట, దివి వారి పాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉందన్నారు. ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

ప్రజల కోసం కమ్యూనిస్టుల జీవితాలు త్యాగం..!

మొదటి పేజీ తరువాయి

తెలియదన్నారు. రెండు సీట్లతో ఉన్న బిజెపి ఈ రోజు కేంద్రంలో పాలన చేస్తుందని, మరి కొంత కాలం ఉండే అవకాశాలున్నాయన్నారు. ఒకప్పుడు కమ్యూనిస్టులు అధికారంలో వస్తున్నారని అనుకున్న వాళ్లు ఇప్పుడు ఎక్కడున్నామన్నారు. ఇప్పటికైనా కమ్యూనిస్టు పార్టీలన్నీ కలవాలన్నారు. అందరూ కలిసి ఈ దేశాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. సుందరయ్య పుట్టిన గడ్డలో సిపిఎం రాష్ట్ర మహాసభలు జరగడం గర్వకారణమన్నారు. కమ్యూనిస్టులు చేసిన త్యాగాలు పొందాలంటే ఇప్పుడు ఎస్ఎఫ్ఐ, ఎఐవైఎఫ్, ప్రజానాట్యమండలితో పాటు అందరూ సంస్కృతికంగాను, సామాజికంగాను కలిసి పనిచేయాలన్నారు. ఈ రోజ రాజకీయాలు పూర్తిగా మారిపోయామన్నారు. ప్రతి ఒక్కరూ కారు, మోటర్ సైకిల్ ఉన్నవారు ధనవంతులుగా ఫీల్ అవుతున్నారన్నారు. ప్రజల ఆలోచనలు మారాయని, అందుకు అనుగుణంగా కమ్యూనిస్టు పార్టీలు ఆలోచన చేయాలన్నారు. వారిని ఏ దిశగా నడిపించాలో ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. సాంస్కృతిక రంగంలోని ప్రజానాట్య మండలిపై మరింతగా ఉందన్నారు. కళకారులు దేశానికి వన్నెతేవడంతోపాటు, ఉద్యమాలను నడిపించాయన్నారు. నెల్లూరులో జరుగుతోన్న సిపిఎం రాష్ట్ర మహాసభల్లో నాయకులు మంచి నిర్ణయం తీసుకొని దేశాన్ని నడిపించాలని కోరారు.

అనంతరం ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన గీతాలు నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ కళారూపాలను ప్రదర్శించారు. అనంతరం కళాకారులకు భరద్వాజ్ జ్ఞాపికలు అందజేశారు. ఆయనకు ప్రజానాట్యమండలి కళాకారులు, సిపిఎం నాయకులు జ్ఞాపిక అందేశారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్, ప్రజా గాయకులు జగన్, జిల్లా నాయకులు విజయ్‌కుమార్, ఎం. పుల్లయ్య, గండవరపు శేషయ్య, విజయ్‌కుమార్, సురేష్, సిపిఎం నాయకులు ఎస్‌కె రెహానా బేగం, కళాకారులు మురళి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లో స్థానిక సమస్యలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా తమ దష్టికి తీసుకొస్తే పరిష్కారం చూపిస్తామని కమిషనర్ సూర్య తేజ ప్రజలకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణను పరిశీలించేందుకు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారుకమిషనర్ మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనలో స్థానికులు కూడా భాగస్వాములు అయితే పనులు మరింత పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయగలమని తెలిపారు.. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్, ఇంజనీరింగ్ ఎస్.ఈ. రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ హిమబిందు, మేనేజర్ ఐనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.



పేదల జోలికెల్తే ఊరుకొనేది లేదు..

పేద, మధ్యతరగతి కుటుంబాల జోలికెళ్తే ఊరుకొనేది లేదని మధ్య కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఉంటాడని కార్పొరేషన్ అధికారులకు చురకలంటించారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో నిర్వహించిన ప్రజా విజ్ఞప్తు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొంతమంది కార్పొరేషన్ అధికారులు కొంతమందిని చూసి సామాన్య, మధ్యతరగతి ప్రజల విషయంలో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారన్నారు. అది మంచిది కాదన్నారు. తాను నిరుపేదల పక్షపాతిని అని, వారికి అన్యాయం జరిగినట్లు తన దృష్టికి వస్తే తాను వీధుల్లోకి వచ్చిన రోజున అందుకు కారణమైన వారిని ఎవ్వరూ కాపాడలేరన్నారు.

పొగాకు క్యూరింగ్‌పై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు :పొగాకులో అన్య పదార్థాలను క్షేత్ర స్థాయిలోనే రైతులు గుర్తించి తొలగించాలని కందుకూరు వేలం కేంద్రం నిర్వాహనాధికారి ఎమ్.కిరణ్ సూచించారు. కందుకూరు- 1 వేలం కేంద్రంలోని ముళ్లమూరివారి పాలెం గ్రామంలో సోమవారం ఆకు రెలుపు ,క్యూరింగ్ ,గ్రేడింగ్ విధానాల పై పొగాకు రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కిరణ్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు ముదురు పొగాకు తోటలు దెబ్బతినడం వల్ల అడుగు ఆకులు వొదిలేసి పక్వానికి వచ్చిన వాటిని మాత్రమే



రెచాలన్నారు. సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ శివ కుమార్ మాట్లాడుతూ కొట్టులు వారీగా మందేలు పెట్టుకోవాలని, బ్యారెన్ లో క్యూరింగ్ సమయం లో తీసుకోవలసిన మెలుకువలు, జాగ్రత్తలు గురించి తెలియజేశారు. అనంతరం పొగాకు తోటలు పరిశీలించారు. ఐటీసీ మేనేజర్ శ్రీ వేంకటేశ్వర రావు,జిపిఐ మేనేజర్ ఉన్నం శ్రీనివాస్, పొగాకు బోర్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరాలు

ప్రజాశక్తి-కందుకూరు

మండలంలోని మహాదేవపురం , బలిజపాలెం గ్రామాల్లో సోమవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించాచరు. పశు సంవర్ధకశాఖ ఉప సంచాలకులు డాక్టర్ జి. శ్రీధరరావు పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా నీటి వసతి ఉండి చిన్న రైతులు 5 ఎకరాలు లోపు ఉన్న రైతులు సూచించిన పశుగ్రాసం పెంచుకోకుని ఖర్చు తగ్గించుకోవాలసూచించారు.కందుకూరు పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ జె. చంద్రమోహన్ పాల్గొన్నారు.గొర్రెలు మేకలకు ఉచితంగా డివర్మింగ్ మందులు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. మండల పశు వైద్యులు డాక్టర్ యస్.సుధాకర్ గేదలను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. పశు వైద్య సిబ్బంది .వెంకటేశ్వర్లు, జి. విజయ్ సాగర్, పశు వైద్య సహాయకులు లోకేష్, చైతన్య సుహాస్,శోభన్ బాబు ,వేణు, షాజహాన్ , మహాదేవపురం గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి పద్మ, మాజీ ఎంపిపి సలహాదారులు గుల్లా శ్రీను , టిడిపి సీనియర్ నాయకులు సుధాకర్ పాల్గొన్నారు.

ఉత్తమ అసిస్టెంట్ ఇంజినీర్‌గా రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు ఆర్‌టిసి డిపో లో మెకానికల్ విభాగంలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఎన్‌విఎన్ రాజ్యలక్ష్మి తన విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నెల్లూరు కలెక్టర్ అనంద్ చేతులుగా ఉత్తమ ఇంజనీర్ ప్రశంసా పత్రం అందు కున్నారు. రాజ్యలక్ష్మి మాట్లా డుతూ తాను ఉత్తమ ఇంజనీర్ గా ఎంపికైనందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తన విది నిర్వహణలో ఇంకా ఉత్తమంగా పనిచేయడానికి అందరు సహకారంతో కృషి చేస్తా నని తెలిపారు. రాజ్యలక్ష్మి కి కందుకూరు డిపో మేనేజర్, తోటి ఉద్యోగులు, పలువురు ఆర్యవైశ్యులు, బంధు, మిత్రులు అభినందనలు తెలిపారు.


అవార్డు అందుకుంటున్న రాజ్యలక్ష్మి

సిఎం దావోస్ పర్యటన విజయవంతం

ప్రజాశక్తి-కందుకూరు :రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దావోస్ పర్యటన సూపర్ సక్సెస్ అయిందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు హర్ష వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2025 సదస్సులో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిం దన్నారు. గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆయన నిర్వాహకం వల్ల పారిశ్రామిక రంగం చీకట్లోకి వెళ్లిందని, ప్రస్తుతం ఆ రంగానికి కొత్త వెలుగులు తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు యువ నాయకులు రాష్ట్రమంత్రి నారా లోకేష్ రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని తెలిపారు.


ఎంఎల్ఎ' ఇంటూరి'

కందుకూరులో మెప్మా మార్కెట్

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీలో సోమవారం మెప్మా ఆధ్వర్యంలో మెప్మా అర్బన్ మార్కెట్ నిర్వహించారు. ఈ అర్బన్ మార్కెట్‌లో స్వయం సహాయక సంఘాల వారు చేసిన ఉత్పత్తులను విక్ర యించారు. అర్బన్ మార్కెట్‌లో ఒక 20 స్టాల్స్ ఏర్పాటు చేశారు. కందుకూరు మున్సిపల్ కమిషనర్ కె అనూష, మెప్మా సిఎం ఎం సంపత్ కుమార్, సిఒలు, ఆర్పీలు, టిఎల్ఎఫ్ ఆర్ పిలు పాల్గొన్నారు.



'యువగళం' పాదయాత్రకు రెండేళ్లు..

ప్రజాశక్తి-కందుకూరు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి , రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర తొలి అడుగు పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కందుకూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి నారా లోకేష్‌కి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులకి కారణమైన నారా లోకేష్ యువగళం పాదయాత్ర నేటితో రెండేళ్లు పూర్తయిందని నాయకులు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు వడ్డెళ్ళ రవిచంద్ర బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, బుస్సారెడ్డి కష్ణారెడ్డి, గుమ్మా శివ, బైరపనేని రమణయ్య, బొద్దులూరి కొండలరావు రావుల రవి, మన్నం కృష్ణ ఉన్నారు.


కేక్ కట్ చేస్తున్న నాయకులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పురపాలక సంఘ కార్యాలయములో సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాధుల,డయల్ యువర్ కమిషనరు కార్యక్రమంలో ఏడు అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమీషనరు కె. అనూష తెలిపారు. సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే 9177700267 నెంబర్‌కు ఫోన్ ద్వారా తెలియ జేయ వచ్చునని మున్సిపల్ కమిషనర్ అనూష తెలిపారు.


అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ అనూష

భక్తవత్సలకు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-కావలి.: పట్టణంలోని విట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగాధిపతిగా పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్ ఆత్మకూరు భక్తవత్సల్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ డాక్టరేట్ జెఎన్‌టియు హైద రాబాద్ విశ్వ విద్యాలయ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలో ఎలక్ట్రికల్ వెహికల్ లో వాడే మోటారు పనితీరు మెరుగు పరుచుటకు చేసిన రీసెర్చ్



అంశం అయిన "అడ్వాన్స్డ్ ఆక్టివ్ ఫిల్టర్స్ ఫర్ కామాన్ - మోడీ వోల్టేజ్ అండ్ ఆప్టిమైజ్ ది ఫిల్టర్ సైజ్ ఫర్ ఇండక్షన్ మోటారు వెహిక్యుల్ డ్రైవ్స్" కు డాక్టరేట్ ను ప్రదానం చేశారు. ఇఇఇ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్. ఎన్.తార కళ్యాణి, వీఎన్ ఆర్ వీజడ్ ఏ ఈ టి కి చెందిన అకడమిక్ జోన్, ప్రొఫెసర్ ఆఫ్ ఇఇఇ డాక్టర్.కె. అనురాధ మార్గదర్శకులుగా వ్యవరించారు. విట్స్ కళాశాల లో సోమవారం జరిగిన అభినందన సభలో కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర కుమార్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ దొడ్ల ప్రత్యూష రెడ్డి, డాక్టర్ డి. అఖిల్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్.ఎన్. శేషయ్య, వైస్ ప్రిన్సిపర్స్ డాక్టర్.వి.వి.ఎస్. సునీల్ అధ్యాపకేతర బృందం పాల్గొని ప్రొఫెసర్ ఆత్మకూరు భక్తవత్సలను అభినందించారు.

ఫిబ్రవరి 2న డాగ్‌షో

ప్రజాశక్తి-నెల్లూరు: నెల్లూరు కెనాల్ క్లబ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2న విఆర్ హైస్కూల్ క్రీడా మైదానంలో డాగ్ షో జరగనున్నదని నిర్వాహకులు తెలిపారు. స్థానిక మాగుంట లేఅవుట్‌లోని డాక్టర్ వెంకటస్వా మిరెడ్డి క్లినిక్‌లో సోమవారం ఉదయం కెన్నెల్ క్లబ్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి క్లబ్ సీనియర్ సభ్యులు పీవీ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. క్లబ్ కార్యదర్శి బి సురేంద్ర కుమార్, సలహాదారు ఎం. వెంకటస్వామిరెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 2వ తేదీన డాగ్ షో నెల్లూరులో నిర్వహి స్తున్నామని తెలిపారు. ప్రతేడాది నిర్వహిస్తున్నట్లు ఈసారి కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇది 25వ డాగ్ షో అని, సిల్వర్ జూబ్లీ షో జరుపుతున్నట్లు ఉందని అభిప్రాయ పడ్డారు. ఉదయం 9 గంటలకు షో ప్రారంభం అవుతుందని ఈ ప్రదర్శనలో వివిధ రకాలకు చెందిన శునకాలు పాల్గొంటా యన్నారు. బహుమతులు అందజేస్తామని తెలిపారు. పెంపుడు కుక్కల యాజమాన్లు తమ శునకాలను ఈ ప్రదర్శనకు తీసుకొచ్చి ఈ ప్రదర్శనను సందర్శించి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో క్లబ్ కోశాధికారి ఐ. రాజా, సభ్యులు సుధాకర్, వెంకటేష్, క్రాంతి, నవీన్, హరి, రాజా పాల్గొన్నారు.



ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి-కోవూరు: వాహనం నడిపే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని వేగం కన్నా ప్రాణమే మిన్న అనే సూక్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కోవూరు సిఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ట్రాఫిక్ మాసోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహిళలకు హెల్మెట్లు ధరించి వాహనం నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి స్థానిక పోలీసేస్టేషన్ ప్రాంగణం నుంచి బజార్ సెంటర్ వరకు వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో వాహనం నడిపేవారు హెల్మెట్ ధరించని కారణంగా తీవ్రగాయాల పాలై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వస్తుందన్నారు.

ఘనంగా శ్రీనివాస జూనియర్ కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-కావలి.

శ్రీ శ్రీనివాసా జూనియర్ కళాశాల 10వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం జమ్మలపాలెం ఎస్‌వి ఆర్ కళ్యాణ మండపంలో సోమవారం ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ లోపాలను సరిదిద్దుకొని కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే జీవితం సుఖమయం అవుతుందన్నారు. వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యేకు విద్యార్థులు, ప్రిన్సి పల్, అధ్యాపకులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేని కాలేజీ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే స్కాలర్ షిప్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థులు విద్యదశ నుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందు కోవడానికి అర్హత సాధిస్తారన్నారు. తల్లి దండ్రులకు మంచిపేరు తెచ్చిపెట్టే విధంగా నడవడిక ఉండాలన్నారు. విద్యార్థులు మత్తు


మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి

పదార్థాల వైపు వెళ్లొద్దని, క్షణికానందం కోసం జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అని తెలిపారు. 7సంవత్సరాలు కష్టపడి చదివితే, జీవితాంతం ఆనందంగా ఉండవచ్చు అని తెలిపారు. ఈ సమయంలో కష్టపడితే జీవితం ఆనందమయం అవుతుందని, అదే ఇప్పుడు మనం సంతోషాల కోసం విద్యార్థులు నూతనఉత్సాహంతో ముందుకు వెళ్లాలని కావలి నియోజకవర్గ అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భావి స్వరూపాన్ని గురించి సవివరంగా తెలియజేశారు. కార్యక్రమంలో అతిథిగా సోమశిల ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు పాల్గొన్నారు. కళాశాల కరెస్పాండెంట్ బట్టేపాటి అశోక్ కుమార్, ప్రిన్సిపల్, బి.మాల కొండయ్య, డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటాలొద్దు..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని నరుకూరు గ్రామం కోడూరు కాలువ వద్ద చిన్న బ్రిడ్జి కూలి సుమారు 40 రోజులు కావస్తోంది. ఈ బ్రిడ్జి మరమ్మతుల విషయంలో ఆర్అండ్‌బి అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి పట్ల సిపిఎం ఆగ్రహం వ్యక్తం చేసింది. సోమవారం సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద కరం గా మారి వాహన దారులు ప్రజలు ఇబ్బందులు నరుకూరు గ్రామంలో రోడ్డుకు గండి పడడంతో అటు ప్రజల ప్రాణాలకు, ఇటు వాహనాలకు ప్రమాదంగా మారిం దన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని అధికారులను హెచ్చరించారు. బ్రిడ్జి మరమ్మతుల విషయంలో ఆర్ అండ్‌బి అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఈ సందర్భంగా ఎండగట్టారు. ఆర్ అండ్ బి రోడ్డుపై గత నెల రోజుల క్రితం పెద్ద గొయ్యి ప్రత్యక్షమైందన్నారు. రోడ్డు కింద వెళ్లే కల్వర్టు కుంగిందని, దాంతో వాహనాల



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రాకపోకలకు ఈ రోడ్డుపై ప్రయాణం అత్యంత ప్రమాద భరితంగా మారిందని తెలిపారు. నెల్లూరు ఆత్మకూరు బస్టాండ్ నుంచి నరుకూరు మీదుగా పేడూరు, కొలిదిబ్బ, కష్ణా రెడ్డిపాలెం, కోవెరపాలెం, పాపిరెడ్డి పాలెం, ఇస్కపాలెం, తోటపల్లి, తదితర గ్రామాలకు వెళ్లేందుకు ఇది ప్రధాన రహదారి అని చెప్పారు. అంతేకా కుండా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేందుకు కూడా ఇదొక్కటే మార్గం. అంతటి ప్రధానమైన ఆర్ అండ్ బి రోడ్డు పై నిలువెత్తు గొయ్యి ప్రత్యక్షం అయితే సంబంధిత శాఖల అధికారుల్లో చలనం లేక పోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. అత్యంత రద్దీగా ఉండే రహదారి బ్రిడ్జి కూలిపోయి నెల రోజులు దాటిపోతున్నా అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడం విచారకరమన్నారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీఓకు అర్జీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, బండి శౌరి, మోచర్ల రాధయ్య, కందిపాటి రమణమ్మ, అజ్మా పాల్గొన్నారు.

కళా ప్రదర్శనలు జయప్రదం చేయండి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సింహపురి సాంస్కతిక ఉత్సవాలను ప్రజానాట్యమండలి ఈనెల 27, 28, 29 తేదీలలో కామ్రేడ్ రుద్రరాజు సత్యనారాయణరాజు కళా ప్రాంగణం నెల్లూరు ముత్తుకూరు గేట్ సెంటర్‌లో కళారూపాలు ప్రదర్శిస్తున్నారని మండల అధ్యక్షులు విస్సా మును స్వామి తెలిపారు. సోమవారం సిఐటియు కార్యాలయం లో విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, ప్రారంభకులుగా తమ్మారెడ్డి భరద్వాజ సినీ దర్శకులు, నిర్మాత ప్రారంభం చేస్తారని తెలిపారు. 27వ రాష్ట్ర మహాసభలను


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

జయప్రదం చేయాలని కోరుతూ ఈ కళారూపాలని, ప్రజాకళలన్నీ ఆదరించాలని, యువతను సక్రమ మార్గంలో పెట్టే దానికి ప్రజానాట్యమండలి ప్రదర్శనలు ప్రోత్సహిస్తాయన్నారు. కార్యక్రమంలో షేక్ జానీబాషా, బిళ్ళా రఘురామయ్య, చల్లకొలుసు మల్లికార్జున రావు పాల్గొన్నారు.



రామతీర్థంలో పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో సోమవారం పశు వైద్య శిబిరం డాక్టర్ వాణిశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతులు ఎక్కువ సంఖ్యలో గేదెలు, ఆవులు, దున్నలు, గొర్రెలు తీసుకొని వచ్చి ఈ సీజన్లో వచ్చే వ్యాధులకు మందులు వేయించి జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూగజీవాలకు సీజనల్ వ్యాధులు గాలికుంటు, గిటక వ్యాధులు వంటి వాటినుండి కాపాడుకోవాలని మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని పాటూరు పంచాయతీలో సోమవారం పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కోవూరు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మౌర్య ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ శిబిరాలను పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరాల్లో పాడి పశువులు, మేకలు, గొర్రెలు, ఇతర మూగ జీవాల కోసం ప్రభుత్వం ఈ శిబిరాలను ప్రవేశపెట్టా మన్నారు. ఈ శిబిరంలో సూడి నిర్ధారణ పరీక్షలు గర్భకోశ వ్యాధులకు సంబంధించిన పరీక్షలను పశు వైద్యులు చేపట్టడమే కాకుండా దూడలకు, పశువులకు నట్టల నివారణ మందును వేస్తామన్నారు. అనంతరం పాడి రైతులకు మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లేగుంటపాడు పశు వైద్యులు ప్రీతి సాల్మన్, పశు సహాయకులు, పాడి రైతులు పాల్గొన్నారు.


మాదట్లాడుతున్న అధికారులు

కార్యదర్శులతో సమావేశం

ప్రజాశక్తి-కొడవలూరు

స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిడిఒ వెంకట సుబ్బారావు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని మంచినీటి సదుపాయాలు కల్పించడంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మెస్ ఎం ఈ సర్వే చేయడంలో అశ్రద్ధ వహించిన పంచాయతీ కార్యదర్శులపై షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. సచివాలయ సిబ్బందికి బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి అని తెలియజేశారు. ఈ సందర్భంగా విస్తరణ అధికారి సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఇంటి పన్నులు వసూలు చేయాలని, ఎస్‌డబ్ల్యు పిసి షెడ్లు పూర్తిస్థాయిలో నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను కోరారు.



కొలతలు తీసుకుంటున్న అధికారులు

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-ఉదయగిరి

వర్షపునీరు పోయేందుకు జాడ చూపరూ.. అని ప్రజాశక్తి దినపత్రికలో జనవరి 23న గురువారం ప్రచురితమైన కథనానికి స్పందనతో బాలాజీనగర్‌లో వర్షం నీటి నిలవలతో రోగులు అవస్థలు పడుతున్నారు అనే కథనకు స్పందించిన అధికారులు ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం పంచాయతీరాజ్ ఎఇ శ్రీనివాసరాజు మాట్లాడుతూ పిండిమిల్లు నుంచి సిపిఎం కార్యాలయం వరకు మధ్యలో నీరునిల్వ ఉండే ప్రాంతం గుర్తించి రోడ్డు ఏర్పాటుకు కొలతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సిసిరోడ్డు నిర్మాణ పనులు ఎన్‌ఆర్‌ఇజిఎస్ ద్వారా పనులను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.



ఎస్‌ఐకు ప్రశంసాపత్రం అందజేత

ప్రజాశక్తి-మర్రిపాడు

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గానూ ఎస్ఐ కె.శ్రీనివాసరావుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. విధుల్లో చేరినప్పటి నుండి అంకితభావంతో పనిచేస్తూ పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలను విని పరిష్కరించి మండల ప్రజల మన్ననలు పొందారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, నేరాలను వేగంగా పరిష్కరించి పలు ముఖ్యమైన కేసులలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఎస్‌పి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఎస్‌ఐకు ప్రశంసాపత్రం రావడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



విద్యార్థులతో అధ్యాపక బృందం, కంపెనీ ప్రతినిధులు

'ఎఎస్ఆర్' విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని ఎఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఫస్ట్ సోర్స్ ప్రముఖ కంపెనీ ప్రతినిధులు నిర్వహించిన మినీ జాబ్‌మేళాలో కళాశాలకు చెందిన 16మంది విద్యార్థులు ఉద్యోగాలను కైవసం చేసుకున్నట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం.సుబ్బారెడ్డి తెలిపారు. కళాశాల ప్రాంగణంలో సోమవారం జరిగిన ఉద్యోగ సెలక్షన్ కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఎ.శ్రీనివాసుల రెడ్డి, డైరెక్టర్ డి.ప్రసాద్ అభినందించారు. కార్యక్రమంలో ఫస్ట్ సోర్స్ కంపెనీ హెచ్‌ఆర్ సుమిత్, అనిల్మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎ.రాము మోహన్ రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సిపిఎం మహాసభల విజయవంతానికి పిలుపు



ఫ్లెక్సీ బోర్డులను కడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కావలి

సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు సందర్భంగా కావలి పట్టణంలో ముమ్మర ప్రచార ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రధాన కూడలిలలో ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ మహాసభల సందర్భంగా పట్టణంలో కరపత్రాలను పంచుతూ, వాల్ పోస్టర్లను అంటిస్తూ ఇంటింటికి తిరుగుతూ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలను కోరుతున్నారు. ఈ మహాసభలో నెల్లూరు నగరంలో జరగడం చాలా సంతోషకరమని ఈ మహాసభలు జయప్రదం అయ్యేందుకు ప్రజలు సహకరించాలని ఫిబ్రవరి మూడోతేదీ వి.ఆర్.కాలేజీ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభలో సిపిఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, ఎం.ఎ. బేబీ, బి వి రాఘవలు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఈ బహిరంగ సభలో ప్రసంగిస్తారని, ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పి.పెంచలయ్య, పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, మధుసూదన్ రావుతో పాటు కార్యకర్తలు పాల్గొంటున్నారు.

ప్రజాశక్తి-వెంకటాచలం : సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం పొదలకూరు మండల సిపిఎం కార్యాలయంలో సంబంధిత



పొదలకూరులో..

వాల్‌పోస్టర్‌ను సిపిఎం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్, కె.పెంచలనరసయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో నెల్లూరులో జరుగుతున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ప్రజానీకాన్ని కోరుతున్నామన్నారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించే సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు దాదాపు 47యేళ్ల తర్వాత నెల్లూరు నగరంలో జరుగుతున్నాయన్నారు. మూడోతేదీ ఆత్మకూరు బస్టాండ్ నుండి మధ్యాహ్నం మూడు గంటలకు భారీ ర్యాలీ జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో ప్రజలు, కార్మికులు, కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వాలు మారుతున్న, ప్రజల జీవన ప్రమాణాలు మారడం లేదని, ఈ మహాసభలలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై చర్చించి, తీర్మానాలు చేస్తామన్నారు. భవిష్యత్తు ఉద్యమాలకు ఈ మహాసభలలో చర్చించి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో కూడా సిపిఎం అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించిందని తెలియజేశారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పాదయాత్రలు చేయడం, సోమశిల హైలెవెల్ కెనాల్ పూర్తి చేయాలని, దెబ్బతిన్న ఆఫ్రాన్ పనులను పూర్తి చేయాలని అనేక ఉద్యమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ తరుణంలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలకు ప్రజానీకం ఆర్థికంగా, హార్థికంగా తోడ్పాటు అందించి మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 3వ తేదీన జరిగే భారీ ర్యాలీలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బి.మనోహర్, నాయకులు మణి, వెంకటేశ్వర్లు, రంగయ్య, కుమార్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-దగదర్తి : నెల్లూరులో ఫిబ్రవరి 1,2,3తేదీల్లో చేపట్టనున్న 27వ సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలంటూ మండల సిపిఎం కార్యదర్శి గోపసాని రమేష్, నాయకులు కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఉలవపాళ్ళలో నిర్మించి ఉన్న బాలాజీ ఆక్వా ఫీడ్ కంపెనీ జనరల్ మేనేజర్ హరికృష్ణను ఆర్థికసాయం చేయాలని కోరారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రచారం చేస్తూ కొందరు కలిసి విరాళం సేకరించారు. కార్యక్రమంలో మండల నాయకులు పెరికల మాల్యాద్రి, ఒంటరి సుధాకర్, మంద మహేష్, గొల్లపల్లి వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరులో

ప్రజాశక్తి-నెల్లూరు : సిపిఎం రాష్ట్ర మహాసభలు సందర్భంగా సోమవారం 30వ డివిజన్ కొత్తూరు రామాలయం సెంటర్ వద్ద ఎస్‌డి హమీద్ సిపిఎం జెండా ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటా తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. కొత్తూరు శాఖ కార్యదర్శి కండె కోటేశ్వరరావు మాట్లాడుతూ మహాసభలు జయప్రదం చేసేందుకు ఆర్థికంగా తోడ్పాటునదించాలని విజ్ఞప్తి చేశారు. కూకటి రమేష్ శాఖ సభ్యులు దశయ ఐద్వా కార్యకర్తలు కుమారి, ఇంద్రజ, అంజలి, సంగీత ఉన్నారు.

సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

ప్రజాశక్తి-ఉదయగిరి



మాట్లాడుతున్న ఎంపిడిఒ అప్పాజీ

మండల పరిధిలోని వెంగళరావు నగర్ పంచాయతీలో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకలకు హాజరుకాని నలుగురు సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఎంపిడిఒ ఎ.అప్పాజీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ వెంగళరావునగర్ సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది జూనియర్ లైన్‌మెన్ జి.అనిల్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వి.రవికుమార్, డిజిటల్ అసిస్టెంట్ బి.మాధవి మహిళా పోలీస్ షేక్.సర్తాజ్ సుల్తానాకు నోటీసులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. సిబ్బంది ముదలిస్తూ సమాచారం అనుమతి లేకుండా గణతంత్ర దినోత్సవ వేడుకలకు గైరుహాజరై విధుల పట్ల రాజ్యాంగం పట్ల నిర్లక్ష్యవైకరికి గానూ వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ తఖైదు అందిన మూడు రోజులలో వ్యక్తిగతంగా హాజరై సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించామన్నారు.

పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్ దారుణం

ప్రజాశక్తి-వింజమూరు

మండలంలోని కాటేపల్లి పంచాయతీ కార్యదర్శిపై నిధులు దుర్వినియోగంపై అనేక ఆరోపణలు చేస్తూ సస్పెండ్ చేయడం దారుణమని, ఈ సస్పెన్షన్ ప్రక్రియను వెంటనే ఎత్తివేయాలని ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ఆర్అండ్‌బి బంగ్లాలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఒక దళిత కార్యదర్శిపై కక్షపూరితంగా వ్యవరించడం మంచి పద్ధతి కాదని, అధికారులు కూడా సమగ్ర విచారణ జరిపి సర్పంచ్ చెక్ పవర్ కూడా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గత రెండు నెలల నుండి కార్యదర్శిపై అనేక ఆరోపణలు చేస్తూ ఆమెను మానసికంగా ఇబ్బంది గురి చేయడం, ఆమె విధులకు ఆటంకం కలిగించడం వంటివి ఆ షాడో సర్పంచ్ చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఉన్నతస్థాయి అధికారులు తక్షణమే గ్రామస్థాయిలో విచారణ జరిపి పంచాయతీ కార్యదర్శికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగపట్ల సింహాద్రి మాదిగ, మల్లెల తిరుమలేష్ మాదిగ, ఎంఎస్‌పి మండల అధ్యక్షులు గంగపట్ల సురేష్ మాదిగ, గోచిపాతల మధు మాదిగ, జి.పవన్, దండు మస్తాన్ మాదిగ, నేలపాటి మధు మాదిగ, ఎం.మధన్, ఎంఆర్‌పిఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

నేటి నుంచి విఆర్‌సిలో సింహపురి పుస్తక మహోత్సవం

ప్రజాశక్తి నెల్లూరు

నగరంలోని విఆర్‌సి గ్రౌండ్‌లో మంగళవారం సింహపురి పుస్తక మహోత్సవాన్ని ప్రారంభిస్తున్నట్లు విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు కె.లక్ష్మయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ పుస్తక మహోత్సవం ఫిబ్రవరి మూడో తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పుస్తక మహోత్సవంలో తెలుగు ఇంగ్లీషులో వందమంది పబ్లిషర్ల పుస్తకాలు ఉంటాయన్నారు. బాల సాహిత్యం, నవలలు, కథలు, వ్యక్తిత్వ గ్రంథాలు, అనువాద పుస్తకాలు, సామాజిక సమస్యలపై ఇంగ్లీషులో తెలుగులో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ పుస్తక ప్రదర్శన జనవరి 28 నుండి ఫిబ్రవరి 3 వరకు వి.ఆర్.సి. గ్రౌండ్‌లో జరుగుతుందన్నారు. ఈ ప్రాంగణంలో ఆరుద్ర సాహిత్య వేదికపై అన్ని రోజులు సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలియజేశారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని చిరుత మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు



మండలం లోని సింగనపల్లి అటవీ ప్రాంతంలో విజయ వాడ ఏర్పేడు జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని చిరుతపులి మృతి చెందింది. అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు చుట్టుప్రక్కల గ్రామాల వారు అటవీ ప్రాంతంలోకి వెళ్లరాదని అటవీశాఖ సిబ్బంది చెప్పారు. గంటపాటు రోడ్డుపై తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతూ మృతి చెందింది. జాతీయ రహదారిపై మృతి చెందిన చిరుత సమాచారాన్ని వాహనదారులు అటవీశాఖ సిబ్బందికి తెలియజేయడంతో రేంజర్ శేఖర్, డిఆర్ఒ నాగయ్య, కృష్ణాపురం డిఆర్ఒ ఖాజా రహంతుల్లా, మర్రిపాడు రవీంద్రబాబు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా మృతి చెందినట్లు వారు తెలిపారు. వారివెంట ఎఫ్‌బిఒ శివకుమారి, తిరుపతి ఉన్నారు.



విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలం లోని బట్టేపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎ-1 పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తుమ్మల వంశీవర్ధన్ నగదు ప్రోత్సాహకాలను అందచేశారు. సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంచలయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు రూ.10వేలు నగదు ప్రోత్సాహకం అందజేశారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.10వేలు నగదు ప్రోత్సాహకం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. దాంతో పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం తుమ్మల వంశీవర్ధన్‌ను శాలువాలతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారిని ఘనంగా సన్మానించారు.

సాంస్కృతికోత్సవాలు ఘనంగా ప్రారంభం



భరతనాట్యం చేస్తున్న చిన్నారి హైన్యరెడ్డి

ప్రజానాట్య మండలి కళాకారుల గానం, నాట్యం, డప్పుల విన్యాలసాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. సాయం సంధ్యవేళ విప్లవ గీతాలతో ప్రజలను ఉర్రూతలూగించారు. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సింహపురి సాంస్కృతిక ఉత్సవాల పేరుతో సోమవారం రాత్రి స్థానిక ముత్తుకూరు గేట్ (రుద్రరాజు సత్యనారాయణ కళా ప్రాంగణంలో) ఘనంగా ప్రారంభమయ్యాయి. సినీ నిర్మాత, దర్శకులు, అభ్యుదయ వాది తమ్మారెడ్డి భరద్వాజ్ ఈ ఉత్సవాలను ప్రారంభించారు. మూడ్రోజుల పాటు జరగనున్నాయి. ప్రజానాట్యమండలి రాష్ట్ర కేంద్ర గాయలకులు నెల్లూరు నగరం, రేబాల, సుందరయ్య కాలనీ, దామరమడుగు ప్రాంతాలకు చెందిన కళాకారులు వివిధ కళారూపాలు ప్రదర్శించారు. నేడు, రేపు ఈ ఉత్సవాలు కొనసాగనున్నాయి. **– చిత్రమాలిక**



సాంస్కృతికోత్సవాలు ప్రారంభోత్సవ నగారా మోగిస్తున్న భరద్వాజ్



తమ్మారెడ్డి భరద్వాజ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న సిపిఎం నాయకులు మూలం రమేష్, వి వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు, ఎం.పుల్లయ్య, తదితరులు



విప్లవ గీతాలు ఆలపిస్తున్న సీనియర్ గాయకులు జగన్, తదితరులు



నెల్లూరు సిటీ డప్పుకళాకారుల విన్యాసం





నెల్లూరు గురుకృప నృత్య కళాశాల విద్యార్థుల భరతనాట్యం దృశ్యాలు



భరతనాట్య కళాకారులకుజ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం



చిన్నారి హైన్యరెడ్డి కుటుంబసభ్యులకు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం



16వ డివిజన్ కళాకారులు కోలాటం



నటరాజ్ ఈవెంట్స్ యువకుల నృత్యం



విప్లవ గీతాలు పాడుతున్న నెల్లూరు కళాకారులు



యోగి వేమన నృత్య రూపకం ప్రదర్శిస్తున్న సుందరయ్య నగర్ కళాకారులు




సాంస్కృతిక కార్యక్రమాలు తిలకిస్తున్న ఎంఎల్‌సి విఠపు, తమ్మారెడ్డి, వెంకటేశ్వర్లు



దామరమడుగు చిన్నారుల నృత్య దృశ్యం



సాంస్కృతిక ఉత్సవాలకు హాజరైన ప్రజలు



ఆర్థికసాయం అందజేస్తున్న కంచి పరమేశ్వర్‌రెడ్డి

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సాంబశివ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ కంచి పరమేశ్వరరెడ్డి తన సొంత నిధులతో పట్టణంలో మరణించిన 8 కుటుంబాల వారికి ఆర్థికసాయం అందజేశారు. మున్సిపల్ పరిధిలో ఇటీవల మృతి చెందిన 8 కుటుంబాల వారికి ఒక్కో కుటుంబానికి రూ.10వేల వంతున మొత్తం రూ.80వేల నగదును దాతృత్వంగా అందజేశారు. 3వ వార్డుకు చెందిన షేక్ షకీల, 5వ వార్డుకు చెందిన పొదిలి నడిపి నరసింహులు, 9వ వార్డుకు చెందిన పోలంకి మంజుల, చలమల శివారెడ్డి, కోలగట్ల బ్రహ్మయ్య, 19వ వార్డుకు చెందిన రాగి పెంచలమ్మ, 20వ వార్డు పరిధిలో నాగులూరి రమణయ్య, 22వ వార్డుకు చెందిన కోటకొండ రోసమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాలకు ట్రస్టు చైర్మన్ కంచి పరమేశ్వరరెడ్డి దాతృత్వాన్ని అందజేశారు. ఆయనవెంట ట్రస్టు సభ్యులు రాంపల్లి ప్రసాద్ రెడ్డి, అచ్చోలు నరసింహారెడ్డి తదితరులున్నారు.



స్టేషనరీ పంపిణీ చేస్తున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్

ఉల్లాస్ శిక్షణ కేంద్రాలకు స్టేషనరీ పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ శిక్షణ కేంద్రాలకు సంబంధించిన స్టేషనరీని పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. సోమవారం వెలుగు కార్యాలయంలో వెలుగు ఎపిఎం కె.హరి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపిడిఒ ముఖ్య అతిథులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పొదుపు సంఘాలలోని నిరక్షరాసులుగా ఉన్న సభ్యులకు అంగన్‌వాడీ వర్కర్లకు, ఆయాలకు ఉల్లాస్ కేంద్రాల ద్వారా శిక్షణ ఇచ్చి వారిని అక్షరాసులుగా తయారు చేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మండలంలో 370 మందికి గానూ 37 ఉల్లాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెలుగు కార్యాలయంలో పోస్టర్లు విడుదల చేసి శిక్షణ సామగ్రి పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి, తదితరులు హాజరయ్యారు.

ఆరోగ్య శిబిరాలతో ప్రయోజనం

ప్రజాశక్తి-వరికుంటపాడు

ప్రభుత్వం పాడి రైతులపై ప్రత్యేక దృష్టితో గ్రామాలలో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఎంతో ప్రయోజనమని మాజీ సర్పంచ్ గంగవరపు పుల్లయ్య అన్నారు. సోమవారం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఎక్కడో దూర ప్రాంతాలలో పశువైద్య శిబిరాలు ఉంటాయి కానీ ప్రతిఒక్కరూ అక్కడికి వెళ్లాలంటే ఎన్నో ఇబ్బందులు పడి తీసుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామంలో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేయటంతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తపై అవగాహన కల్పించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పశు పెంపకందారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి



రైతులకు మందులు అందజేస్తున్న సర్పంచ్ పుల్లయ్య

నాయకులు గంగవరపు శివరామయ్య, పద్మయ్య, పశుఆరోగ్య సిబ్బంది నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

నేడు ఎఎస్‌పేటలో పున:పరిశీలన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట



మండలంలో హెల్త్ పెన్షన్ పొందుతున్న 26 మందికి డాక్టర్ల బృందంతో మంగళవారం వారి ఇంటి దగ్గరే పున:పరిశీలన చేస్తామని ఎంపిడిఒ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వివరాలు వెల్లడిస్తూ ఈ పున:పరిశీలన మొదటగా రాజోలు సచివాలయంలో 9 గంటల 30 నిమిషాలకు ప్రారంభమై, తరువాత పెద్దబ్బీపురం, అనుముసముద్రం, ఎఎస్‌పేట-1, ఎఎస్‌పేట-2, చిరమణ, జమ్మవరం, గుంపర్లపాడు, కావలి ఎడవల్లి, శ్రీకొలను, కొండమీద కొండూరు గ్రామ సత్యవాణి నందు వరుసక్రమంలో పరిశీలన జరుగుతుందన్నారు. హెల్త్ పెన్షన్ పొందుతున్న వారు రేపు, వారి ఇంటి వద్ద ఉండి డాక్టర్ల బృందంతో జరిగే పరిశీలనా కార్యక్రమానికి, హాజరుకావాలని ఆమె తెలిపారు.

సాధారణ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-బిట్రగుంట

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు మేకల సుజాత ఆధ్వర్యంలో సోమవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం బోగోలు మండలంలోని పలు గ్రామాలలో ఉన్న సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా



మాట్లాడుతున్న ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం

ఎంపిడిఒ విలేకరులతో మాట్లాడుతూ బోగోలు మండలంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రెయినేజీ, ఎలక్ట్రికల్, శానిటైజేషన్ పలు సమస్యలపై అన్నిశాఖల అధికారుల సమన్వయంతో సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల్లో దోమలు పెడితే ఎక్కువగా ఉందని దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయలక్ష్మి, ఎలక్ట్రికల్ ఎఇ, జడరాయ, ఎంపిటిసిలు, సర్పంచులు, అన్నిశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా సర్వే పనులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

అనుమసముద్రంపేట గ్రామ పంచాయతీలో మెయిన్ రోడ్డులోని బస్టాండ్‌లో సర్వే పనులు పూర్తిగా నిర్వహించలేదని మండల సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్‌అహ్మద్ పత్రికా ముఖంగా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఎస్‌పేటలో ఇటీవల మార్కింగ్ ఇచ్చి, చేతులు దులుపుకున్నారని, ఈ ప్రదేశం పుణ్యక్షేత్రం కాబట్టి యాత్రికులతో రద్దీగా ఎక్కడెక్కడ వాహనాలు నిలిచిపోతూ ఉంటాయని, కావున ఈ విషయాన్ని ఆర్‌అండ్‌బి అధికారులు గుర్తెరిగి, గతంలో మార్కింగ్ ఇచ్చిన ప్రకారం సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని



రద్దీగా ఉన్న బజారుప్రాంతం

మండల అధికారులను కోరారు. కార్యక్రమంలో మాజీ సిపిఎం మండల కార్యదర్శి సయ్యద్‌అస్లాం, నాయకులు దిలియాజ్, సలాం, సిఐటియు నాయకులు తదితరులున్నారు.



ఆర్‌టిసి బస్సు ప్రారంభం

ప్రజాశక్తి-దగదర్తి

మండలంలోని నారాయణపురంలో గ్రామంలో మంగళవారం ఆర్‌టిసి బస్సును ఎంఎల్‌ఎ దగ్గుపాటి వెంకటకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఇన్నేళ్ల వరకూ బస్సు లేక ఇబ్బందులు పడ్డామని, ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకురావడంతో కావలి నుంచి మండల పరిధిలోని నారాయణపురం అనంతవరం దామవరం నెల్లూరు వైపు వెళ్లేందుకు బస్సును ఏర్పాటు చేశారని గ్రామస్తులు తెలియజేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి బస్సు ఎక్కి టికెట్ కొనుగోలు చేసి బస్సులో ప్రయాణించాడు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారులు వచ్చిన తర్వాత ఎన్నో సంవత్సరాలుగా బస్సు లేక ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామాలకు సైతం బస్సుసౌకర్యం కల్పిస్తున్నామన్నారు. దానిని విద్యార్థులు, రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి హనుమంతరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మహిళా పోలీసుల బైక్‌ర్యాలీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్‌ఐ ఎ.సైదులు ఆధ్వర్యంలో మహిళా పోలీసులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ సైదులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రయాణం చేసేటప్పుడు కచ్చితంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, డ్రైవ్ చేసేటప్పుడు కాస్త నిదానంగా డ్రైవ్ చేయాలని, మనకోసం మన కుటుంబీకులు ఇంటిదగ్గర మన కోసం ఎదురు చూస్తూ ఉంటారని జాగ్రత్తగా గూటికి చేరుకోవాలని తెలియజేశారు. ఎఎస్‌పేట పోలీస్ సిబ్బంది, మహిళా సిబ్బంది, పాల్గొన్నారు.



బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

'మామిడి'పై మళ్లీ తామర పురుగు

–క్రిమిసంహారకాలకు అదుపులోకి రాని వైనం - యజమానుల తంటాలు

ప్రజాశక్తి-కందుకూరు

మహమ్మారి వంటి తామర పురుగు మరోసారి మామిడి తోటలపై రెక్క ఇప్పింది. మామిడి పూత, పిందెలను సర్వనాశనం చేసే ఈ పురుగు ఇప్పటికే అక్కడక్కడ కనిపిస్తోంది. కందుకూరు నియోజకవర్గంలోని మామిడి తోటలపై ఈ తామర పురుగు విజృంభణ 2016 నుంచి ఆగడం లేదు. సాధారణంగా పగటి ఉష్ణోగ్రత 35 డిగ్రీల సెల్సియస్ దాటితేనే విజృభించే ఈ తామర పురుగు ఉష్ణోగ్రత 30-32 డిగ్రీల మధ్య తచ్చట్లాడుతున్నప్పుడే కనిపించడం విశేషం. కేవలం రెండు మిల్లీమీటర్ల లోపు పొడవు ఉండే ఈ తామర పురుగును మామిడి రైతులు కోడి తేలని పిలుస్తారు. వెండి రంగులోనూ, నల్ల రంగులోను కనిపించే తామర పురుగు మామిడి పూతలను తీవ్రంగా నష్టపరుస్తాయి. పూతల నుంచి రసం తాగుతాయి. తామర పురుగులు రసం పీల్చిన పూతలు నల్లగా మారి రాలిపోతాయి. అలాంటి పూతల్లో పిందెలు పడవు.. పూతలు పిందెగా మారిన మామిడి తోటలను తామర పురుగుకు వదిలిపెట్టదు. పిందె పరిమాణం జొన్న గింజ అంత వచ్చేవరకు తామర పురుగు వాటిని గీకుతుంది. తామర పురుగు గీకిన పిందెలపై మరకలు పడతాయి. అలాంటి కాయలకు మార్కెట్లో రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశం లేదు. క్రిమిసంహారకాల ద్వారా తామర పురుగును పూర్తిగా నిర్మూలించటం అసాధ్యమే .తామర పురుగు జీవిత చక్రం ప్రధానంగా నాలుగు దశలుగా సాగుతుంది. గుడ్డు ,కొసదశ, పూర్తిస్థాయి తామర పురుగులను క్రిమిసంహారక మందులు దాదాపుగా నాశనం చేయలేవు. కేవలం లార్వాలను మాత్రమే క్రిమిసంహారక మందులు చంపి వేయగలవు. మిగిలిన మూడు దశలో క్రిమిసంహరకాలకు అందుబాటులో ఉండవు. అందువల్ల వేలాది రూపాయలు ఖర్చు చేసి క్రకిమిసంహారకాలను పిచికారి చేసినప్పటికీ తామర పురుగు నుంచి కొంత ఊరట మాత్రమే లభిస్తుంది. ఉలవపాడు మండలంలోని భీమవరం, మన్నేటికోట గ్రామాల్లోని మామిడి



తామర పురుగు నివారణకు క్రిమి సంహారకాలను పిచికారి చేస్తున్న రైతులు

తోటలో ఇప్పటికే విధ్వంసకారి అయినా తామర పురుగు కనిపిస్తోంది.

సింథటిక్ ఫైర్‌త్రాయిడ్స్ ఓ కారణం

వాతావరణ పరిస్థితుల వల్ల తామర పురుగు విజృంభిచే అవకాశం ఉన్నప్పటికీ రైతులు విచక్షణారహితంగా వినియోగిస్తున్న సింథటిక్ ఫైర్‌తాయిడ్ క్రిమిసహార కాలు కూడా ఈ మహమ్మారి విజృంభణకి ఓ కారణం. నియోజకవర్గంలోని 90 శాతం మామిడి రైతులు ఫలసాయాన్ని కౌవులు వ్యాపారులకు పూతదశకు ముందే విక్రయిస్తారు. సింథటిక్ ఫైర్‌త్రాయిడ్స్ ధరలు తక్కువగా ఉండటంతో వాటిని కూవుల రైతులు మామిడి తోటలపై ఎక్కువగా పిచికారీ చేస్తున్నారు.దీంతో సింథటిక్ ఫైర్‌త్రాయడ్‌ల పిచ్చికారి వల్ల మామిడి చెట్లలో సహజంగానే రోగ నిరోధక శక్తి సన్న గెలుస్తుంది.రోగనిరోధక శక్తి తగ్గపోవడంతో తామర పురుగులు విజృభిస్తున్నాయి. ఈ విషయాలను రైతులకు వివరించాల్సిన అధికారులు ఎక్కడో ఇళ్లకో, కార్యాలయాలకో పరిమితం అవుతున్నారు. క్షేత్రస్థాయిలో తిరుగుతూ రైతులను అప్రమత్తం చేయడంలేదు.. కాకపోతే మామిడి పంట సీజన్ మొత్తంలో మండలానికి ఒకచోట రెండు చోట్ల రైతుల సమావేశాలు ఏర్పాటు చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు.

సిఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం

ప్రజాశక్తి-కావలి



సిఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతమైందని వరల్డ్ ఎకనామిక్ ఫారం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం అయన మీడియా తో మాట్లాడారు. జగన్ నిర్వాకానికి అంధకారంలోకి వెళ్లిన పారిశ్రామిక రంగానికి నూతన వెలుగులు తీసుకు రావడం కోసం చంద్రబాబు, లోకేష్ రేయింబవళ్ళు కష్టపడుతున్నా రన్నారు. నాడు తెలుగు ప్రజలకు మొదటిసారి ఐటీని పరిచయం చేసి తెలుగువాడి కీర్తిని ప్రపంచా నికి చాటి చెప్పారని, నేడు మరో ఇన్నొవేషన్ కు చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. ఏఐ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో భేటి చంద్రబాబు అయ్యారని తెలిపారు.



పరామర్శిస్తున్న ఎంఎల్ఎ

జర్నలిస్టుకు పరామర్శ

ప్రజాశక్తి-కావలి.

కావలి నియోజకవర్గం బోగోలు మండలంకు చెందిన సీనియర్ జర్నలిస్టు 7 స్టార్ న్యూస్ రిపోర్టర్ ఏనుగుల రవిచంద్రారెడ్డి ఆదివారం కావలి పట్టణంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలను ముగించుకొని బోగోలు గృహానికి వెళ్తుండగా ముంగమూరు క్రాస్ రోడ్డు వద్ద వెనుక నుండి లారీ ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు.తీవ్రంగా గాయపడిన రవిచంద్రా రెడ్డిని స్థానికులు అంబులెన్స్ లో కావలి లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆస్పత్రికివెళ్లిగాయపడిన సీనియర్ జర్నలిస్టు రవిచంద్ర రెడ్డిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు..ధైర్యంగా ఉండాలని గాయాల నుండి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

హెల్మెట్ తప్పని సరి


ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సోమవారం ఎస్ఐ నరేష్ మండలంలోని సచివాలయ మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది పోలీస్ స్టేషన్ నుంచి మెయిన్ బజార్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. రోడ్డు సేఫ్టీ లో మహిళలు స్కూటీపై పిల్లలను పాఠశాలకు వదిలేటప్పుడు నిత్యావసర సరుకులు తెచ్చేందుకు స్కూటీ పై బయటకు వచ్చేటప్పుడు ఉద్యోగ నిమిత్తం రోడ్డుపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.రోడ్ సేఫ్టీ లో భాగంగా ఎస్పి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని తెలియజేశారు.

విధి నిర్వహణలో ఉద్యోగులు నిర్లక్ష్యం..!

-కార్యాలయాల్లో ఖాళీ కుర్చీలు దర్శనం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు



విధి నిర్వహణల్లో ప్రభుత్వ ఉద్యోగులు అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరి వల్ల కార్యాలయాలలో ఖాళీ కుర్చీలు దర్శన మిస్తున్నాయి. అధికారులు సమయానికి విధులకు రావాల్సి ఉన్నప్పటికీ ఇష్టారా జ్యాంగా వ్యవహారి స్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నా యి. అధికారులు సమయ పాలన పాటించక పోవడంతో వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి ప్రస్తుతం మండలంలోని పలు సచివాలయాల్లో నెలకొంది. ఉద యం 10.30-11.30 గంటలకు కూడా హాజరు కాకపో తుండడం గమనార్హం.వారంలో ఏదొకరోజు పెద్ద ఆలోచించాల్సిన అవసరం లేదు. ప్రతిరో జూ ఇదేతంతు కొనసాగు తుండడంతో ప్రజ లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మం డలంలోని తోటపల్లి గూడూరు, వరి గొండ, మల్లిఖార్జునపురం, వరకవి పూడి, ఈదూరు తదితర సచివాల యాల్లో ముఖ్యంగా మాచర్లవారిపా లెం సచివాలయంలో ఉదయం 11. 30 గంటలకు కూడా అధికారులు విధులకు హాజరు కావడం లేదన్న ఆ రోపణలున్నాయి. ఈ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి కార్యాలయానికి సక్రమంగా రాకపోవడంతో వచ్చిన ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుం టున్నారు. పంచాయతీ కార్యదర్శి కుర్చీ 12 గంటల సమయంలో కూడా ఖాళీగా దర్శనం ఇస్తుండడంతో ఏమి చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. ప్రజలకు సేవ చే యాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు సమయ పాలన పాటించక పోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొం టున్నారు. ఇప్పటికైనా సమయపాలన పాటించని ఉద్యోగు లను గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మధ్యాహ్న భోజన పథకం భేష్



ప్రజాశక్తి-కోవూరు

స్థానిక పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని విజయవాడ నుంచి వచ్చిన సోషల్ ఆడిట్ బృందం డీఆర్పీలు వి. కృష్ణప్ప, టి. చెన్నకేశవులు, నిశితంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా వారు నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనం సరఫరా అవుతుందా.. పరిసరాలు పరిశుభ్రంగా ఉ న్నాయా... మధ్యాహ్న భోజన పథకం సిబ్బంది పరిశుభ్రంగా ఉన్నారా అనే విషయాలపై కూడా ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా వారిరువురు రుచి చూసి పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. వాస్తవంగా సోమవారం విద్యార్థినులకు వెజిటబుల్ బిర్యానీతో పాటు ఎగ్ కర్రీ ఉండాలి.. ఈ ఏజెన్సీ అదనంగా గోంగూర పచ్చడి విద్యార్థులకు అందించడం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలు శ్రద్ధగా నిర్వహించాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు



మాట్లాడుతున్న రాంప్రసాద్

పంటకోత ప్రయోగాల నిర్వహణ శ్రద్ధగా నిర్వహించాలని మండల గణంకాధికారి రాంప్రసాద్ తెలిపారు. సోమవా రం వ్యవసాయ కార్యాలయంలో వ్య వసాయ సహాయకులకు పంటకోత ప్రయోగాల నిర్వహణ పై శిక్షణ కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయ అధికారిణి వివి శిరీష రాణి పర్యవేక్షణలో జరిగిన ఈ కా ర్యక్రమంలో రాంప్రసాద్ వ్యవసాయ సహాయకులకు శిక్షణిచ్చారు. పంటకోత ప్రయోగాలకు క్షేత్ర ఎంపిక, ప్ర యోగం చేసే పద్ధతి విధానాన్ని ఎప్పటికప్పుడు (వెబ్ అ ప్లికేషన్)యాప్ ద్వారా చేయడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మండల వ్య వసాయ అధికారి శిరీష రాణి మాట్లాడుతూ పంటల బీమా, రాష్ట్ర స్థూల ఉత్పత్తి లెక్కలకు కీలకమైన పంటకోత ప్రయోగాలు శ్రద్ధగా నిర్వహించాలని ఆదేశాలిచ్చారు. మండల ఉప తహశీల్దార్ జి. శివయ్య మాట్లాడుతూ ప్రయోగాల ని ర్వహణ సక్రమంగా జరగాలని తెలిపారు. మండల స్థా యిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తామని చెప్పారు.కార్యక్రమంలో మండలంలోని ఎఇఒ, విఎఎ, విహెచ్ఎలు పాల్గొన్నారు.

ల్యాబ్ సేవలు మరింత పెంచాలి

ప్రజాశక్తి-కోవూరు



కోవూరు లోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సంబంధించి ల్యాబ్ సేవలను మరింత పెంచేలా ల్యాబ్ టెక్నీషియన్లను ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా క్షయ, టీబీ,ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ప్రయోగశాలను సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సేవలందిస్తున్న ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది వారివారి పరిధిలో ప్రస్తుతం ఫిబ్రవరి 2వ తేదీ వరకు లెప్రసీ వ్యాధికి సంబంధించి డోర్ టు డోర్ సర్వే చేస్తున్నారన్నారు. దీనిని నిర్దేశించిన సమయంలో నూరుశాతం లక్ష్యాలను పూర్తిచేసేలా వారు తగు చొరవ తీసుకోవాలన్నారు. రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం చూపకుండా ఎప్పటికప్పుడు వాటిని అప్డేట్ చేసేలా ల్యాబ్ టెక్నీషియన్స్ పరిశీలించాలని తెలిపారు.



ప్రశంసాపత్రం అందుకున్న దృశ్యం

ఎండి అల్తాఫ్‌కు ప్రశంసాపత్రం

ప్రజాశక్తి-ఉలవపాడు

కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పేదలకు వైద్యసేవాలను, విధులు నిర్వహిస్తున్న ఎం.డి. అల్తాఫ్ కు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లాలో డి.ఎం.హెచ్.ఒ డాక్టరు సుజాత చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్డుతూ తను చేసిన మెరుగైన,సేవలను గుర్తించి ప్రశంసా పత్రాలు అందజేసిన అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మంటలను ఆప్పుతున్న దృశ్యం

రొయ్యల మేత తయారీ కేంద్రంలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని పడుగుపాడు పంచాయతీ పరిధిలో ఉన్న రొయ్యల మేత తయారీ కేంద్రంలో సోమవారం ఒక్కసారిగా అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు చుట్టుపక్కల వ్యాపించకుండా నీటితో వాటిని ఆపే ప్రయత్నాన్ని చేపట్టారు. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాకపోవడం గమనార్హం. దీనికి సంబంధించి కారణాలు బయటకు రాకపోవడం గమనార్హం.

రుణాలకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

మండలంలోని నిరుద్యోగులకు స్వయం ఉపాధి రుణాలు అందిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీహరి సోమవారం తెలిపారు. ఎస్‌సి, బిసి, ఈబిసి,కాపు కార్పొరేషన్ల ద్వారా మంజూరు కానున్న ఈ రుణాల కోసం ఆన్లైన్ విధానంలో అర్హులైన నిరుద్యోగులు ఈనెల 28 నుంచి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. బీసీలకు 30, ఈ బీసీలకు 9 , కాపులకు నాలుగు, ఎస్సీ సామాజిక వర్గానికి 23 యూనిట్లు, ఒక జనరిక్ మందుల షాపు మండలానికి కేటాయించామన్నారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంకుల ద్వారా ఈ రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

ఉత్తమ ఎంపిడిఒగా శివకుమార్

ప్రజాశక్తి-సైదాపురం

ఎంపిడిఒ పురుషోత్తం శివకుమార్ ఉత్తమ అధికారిగా రిపబ్లిక్ దినోత్సవం రోజు కలెక్టర్ నుంచి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సహకారంతోనే తనకు ఈ గుర్తింపు వచ్చిందని తెలిపారు. ఆయనను పలువురు సత్కరించారు.ఈఇపిఆర్‌డి మురళీకృష్ణ, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి -నెల్లూరు

విద్యుత్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, పీస్ రేటు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసూ సోమవారం ఎస్ఈ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. యునైటెడ్ ఎలక్ట్రసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు)రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుమన్ పాల్గొని ప్రసంగించారు. ధర్నా అనంతరం డిఇ టి ఈ బాలచంద్రర్ కి వినతిపత్రం అందించారు. అనంతరం నాయకులు మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో 23 వేల మంది కాంట్రాక్టు విధానంలో కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వారందరినీ ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2022 పి.ఆర్.సి అరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఐ.టి.ఐ విద్యార్హత ఉన్న వాచ్‌మెన్లను షిఫ్ట్ ఆపరేటర్లుగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుఇఇయు జిల్లా కోశాధికారి పెంచల ప్రసాద్,కోవూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి దయాకర్,యుఇఇయు నగర డివిజన్ అధ్యక్షులు దండు సునీల్, నాయుడుపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం,కావలి డివిజన్ అధ్యక్షులు మనోహర్ రెడ్డి,జిల్లా నాయకులు రామారావు, భాస్కర్, రమేష్,రవి, అబ్దుల్,వంశీ,రాజశేఖర్ పాల్గొన్నారు.

విద్యుత్ శాఖలో పలువురికి ఉద్యోగోన్నతులు

ప్రజాశక్తి -నెల్లూరు :విద్యుత్ శాఖ లో జూనియర్ ఇంజనీర్ గా పనిచేస్తూ పలువురు అసిస్టెంట్ ఇంజనీర్లుగా ఉద్యోగోన్నతి పొందారు. వారం దరినీ ఆపరేషన్ సెక్షన్లల్లో విధులు కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వినియోగదారులకు మెరుగైన సేవలం దించేందుకు ఫీల్డ్‌కు కేటాయించారు. టి. విజయ కుమారి విడవలూరు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ గా, బి. గాయత్రీ అల్లూరు రూరల్స్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా, కె. భారతి వెంకటాచలం సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ గా, డి.సుజాత విరువూరు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ గా, పి. సునీత ఆత్మకూరు రూరల్స్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించారు.వారికిఎస్ఇ విజయన్ శుభాకాంక్షలు తెలిపారు.

కార్పొరేటీకరణతో చేతివృత్తులు కుదేలు..!

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. వెంకటేశ్వర్లు



సదస్సులో మాట్లాడుతున్న వి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-నెల్లూరు :కేంద్రంలో అధికారంలోని బిజెపి ప్రభుత్వం ప్రతి రంగాన్నీ కార్పొరేటీకరణ చేసే దిశగా అడుగులు వేస్తుందని, దీని వల్ల చేతివృత్తులు దెబ్బతింటున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సిపిఎం 27 రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1 నుంచి 3వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో సదస్సు నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కార్పొరేటీకరణ వల్ల చేతివృత్తులు కుదేలయ్యాయన్నారు. ఈ నేపథ్యంలో వృత్తిదారులు తయారుచేసిన వస్తువులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని, సేవా వృత్తుల్లోని ప్రజలకు భద్రత కల్పిస్తూ ప్రభుత్వాలు సామాజిక రక్షణ చట్టం తేవాలన్నారు. వ్యవసాయ రంగం, పారిశ్రామికరణ సేవారంగం అభివృద్ధి చేసి ప్రజలందరికీ ఉపాధి కల్పించి కొనుగోలు శక్తి పెరిగే విధంగా చేయడమే సిపిఎం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. దేశంలో 70 కోట్ల మంది ప్రజలు మూడు పూటలా తిండి తినడం లేదని సుప్రీంకోర్టు ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచే విధంగా ప్రభుత్వ విధానాలు లేవన్నారు. ఈ నేపథ్యంలో వివిధ రంగాల్లో ఉండే ప్రజల సమస్యల పైన సిపిఎం 27 రాష్ట్ర మహాసభల్లో చర్చించి రానున్న మూడేళ్ల కాలంలో ఐక్య ఉద్యమాల ద్వారా ప్రజల హక్కులను కాపాడేందుకు కార్యాచరణ రూపొంది స్తామన్నారు. చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మన్నూరు భాస్కరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన వాగ్దానాలు వెంటనే అమలు జరపాలని, వృత్తిదారులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు అన్ని వృత్తుల్లో ఉన్నటువంటి వృత్తిదారులకు 50 సంవత్సరాలకే పెన్షన్లు అందజేయాలన్నారు. వృత్తిదారులకు సామాజిక రక్షణ చట్టం అమలు చేసే విధంగా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. బిసి వృత్తిదారులకు బడ్జెట్లో కేటాయించిన రూ.39 వేల కోట్ల వివిధ వృత్తి రంగాల్లోని కార్పొరేషన్లు–ఫెడరేషన్లకు విధి విధానాలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. వృత్తి సంఘాల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కటికల వెంకటేశ్వర్లు, వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి రేకులగుంట అంకయ్య, వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు, అచ్చి తిరుపాలు, హనుమంత్ , సుబ్రహ్మణ్యం ,జొన్నవాడ సతీష్, క్షౌర సంఘం జిల్లా కార్యదర్శి, అధ్యక్షుడు పెంచలయ్య, మారు బోయిన సుబ్బారావు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, అధ్యక్షుడు దాసరి వెంకటేశ్వర్లు, పడవల సుబ్రహ్మణ్యం చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు, పముజల శుభ కుమార్, దాసర వెంకటేశ్వర్లు, గుంజి నరసింహారావు, పందేటి సురేంద్ర, కొత్తకోట వెంకటేశ్వర్లు, రజక వృత్తిదారుల సంఘం నాయకులు, గుంజి ఖాసీం, వడ్డెర వృత్తిదారుల సంఘం నాయకులు పాల్గొని మాట్లాడారు.


ప్రజా కళాకారుల 'గళం'.. ఉప్పొంగిన 'జనం'..!

సాంస్కృతికోత్సవాలు ఘనంగా ప్రారంభం ◆నాట్యం,డప్పుల దరువు, కోలాటాలతో ఉర్రూతలు ◆కట్టిపడేసిన కళారూపాలు

ప్రజా కళాకారుల గళం నుంచి జారువాడిన పాటలతో నెల్లూరు జనం ఉప్పొంగిపోయారు..ఎర్ర జెండా.. ఎర్రజెండా ఎన్నియల్లో.. యువతను ఉర్రూత లూగించారు.సాయం సంధ్యవేళ.. ఆ చల్లని సముద్ర గర్భం అంటూ ఆలపించిన పాటలు మంత్ర ముగ్దులను చేశాయి..కాళ్లకు గజ్జలు కట్టి....డప్పు పట్టి చేసిన విన్యాసాలు కన్నులవిందు చేశాయి... చిన్నారులు భరత నాట్యం..మన సంప్రదాయాలు.. ఆచారాలకు అద్దం పట్టాయి.ప్రభంజనం ..ఇది ప్రభంజనం అంటూ బుల్లి కమ్యూనిస్టులు చేసిన నాట్యం ఆకట్టుకుంది...నెల్లూరు నగరంలో జరుగుతోన్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సింహపురి సాంస్కృతికోత్సవాల ప్రారంభం సందర్భంగా జనం ఉప్పొంగిపోయారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నెల్లూరు నగరంలోని ముత్తుకూరు గేట్ సెంటర్ (కామ్రేడ్ రుద్రరాజు సత్యనారాయణ రాజు కళా ప్రాంగణం) వద్ద మూడ్రోజులు నిర్వహించనున్న సింహపురి సాంస్కృతికోత్సవాలు సోమవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రముఖ సినీ నిర్మాత, దర్శకులు, అభ్యుదయవాది తమ్మారెడ్డి భరద్వాజ్ ఢంకా మోగించి ఉత్సవాలు ప్రారంభించారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర కేంద్రం నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ఆలపించిన గీతాలు నృత్యాలను అమితంగా ఆకట్టుకున్నాయి. ప్రముఖ విప్లవగాయకులు జగన్ ఆలపించి "ఆ చల్లని సముద్ర గర్భం " గీతం ఆయన గాత్రం నుంచి వినిపించగానే ప్రేక్షకులు మత్రముగ్దులయ్యారు... ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్ ఆలపించిన " పాడుదమా..సేచ్చా గీతం " మంగరాజు పాడిన " ఎర్ర ఎర్ర జెండా..పేదలకు అండ " పాట, అప్పన్న గానం చేసిన " ఇదేఇదే నా దేశం ...ఆంధ్ర దేశం " పాట ప్రజలను ఆలోచింపచేసింది. నెల్లూరు కళాకారుడు క్రాంతి పాడిన "సింహపురి కమ్యూనిస్టు చరిత్ర" కమ్యూనిస్టులను ఉత్తేజ పరిచింది. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జి. శేషయ్య పాడిన " హిందూ, ముస్లిం, కైస్తవులు ఎవరైతేనే మానవులు " పాట సందేశాత్మకంగా ఉండడంతో ప్రజలు ఆలోజింపచేశాయి.





16వ డివిజన్ మహిళా కళాకారులు కోలాట దృశ్యం

విజయకుమార్ ఆలపించిన జక్కా వెంకయ్య పాట యువతను ఆకట్టుకుంది. కాళ్లకు గజ్జకట్టి...చేతిలో డప్పు పట్టి రేబాల డప్పుల కళాకారులు లయబద్ధంగా నాట్యం చేశారు.. వారి దరువు శబ్దానికి ఆ ప్రాంతమంతా మారుమోగింది. నెల్లూరు నగర డప్పు కళాకారుల విన్యాసాలు అకట్టుకున్నాయి. కళ కాసుల కోసం కాదు.. ప్రజల కోసం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నెల్లూరు నగరానికి చెందిన గురుకృప విద్యార్థులు శాస్త్రీయ నృత్యాలు చేశారు. భరత నాట్యం ప్రేక్షులను కట్టిపడేసింది. చిన్నారి హైన్య రెడ్డి చేసిన భరతనాట్యం ప్రేక్షకుల చేత జేజేలు కొట్టించింది. నాటరాజ్ వీరెంట్ యువకులు ఎర్రజెండా పాటలకు నాట్యం చేశారు. యువకులను ఆకట్టుకున్నారు. దామరమడుగు నుంచి వచ్చిన చిన్నారులు ఎర్రజెండా ఎర్రజెండా ఎన్నియాల్లో అంటూ చేసిన నృత్యం విశేషంగా అలరిచింది. ఎర్రజెండా చేబూని చేసిన డాన్స్ అసక్తిగా కనిపించింది. నెల్లూరు నగరం 16 డివిజన్ నుంచి మహిళలు " ప్రభంజనం...ఇది ప్రభం జనం " అంటూ చేసిన డాన్స్ కట్టిపడేసింది. ఎర్ర దుస్తులు ధరించి కోలాటం చేశారు. పాటకు అనుగుణంగా పాదం కలిపారు. వేదకంతా ఎర్రమయంగా మారింది. సుందరయ్య నగర్ కళాకారులు వేమన నృత్య రూపం వేశారు. ప్రజానాట్యమండలి కళాకారులు విజయ్‌కుమార్ వేమనగా, కళాకారులు ఎంతో విజ్ఞానం నింపేలా చేసిన విన్యాసాలు నగర వాసులను విశేషంగా ఆకర్షించాయి. నగరం నడిబొడ్డున జరిగిన ఈ సాంస్కృతి కోత్సవాలతో ఆ ప్రాంతం సిపిఎం మహాసభల వాతావరణం నెలకొంది. ఎర్రజెండాలు, తోరణాలతో నిండి పోయాయి. అనంతరం కళాకారులకు భరద్వాజ్ జ్ఞాపికలు అందజేశారు.



రేబాల డప్పు కళాకారుల విన్యాసం..



గురుకృప నృత్య కళాశాల విద్యార్థుల భరతనాట్యం..